For exam ple చూడండి మావూళ్ళో ఒక బుద్ధిమంతుడు First మార్కులు గట్టా వచ్చే శాస్త్రిఅనే అబ్బాయుండేవాడు వాడికి Frind ship అంటే తెలిసింది. కాదు నేటికిమాత్రం Frindes బయలుదేరేరు. ఆక్లాసులోమరిఒక మంచిమార్కు లొచ్చే అబ్బాయి ఉన్నాడు. వాడికి కలసినది. క్రొత్తగా స్నేహం వచ్చిన స్నేహితుడు గారికి వంటబట్టేయి. నీళ్ళ Practice అయింది ఈదొంగతనమనే ఘనకార్యము శాస్త్రికి, నీడికి, మేనేరుతేజా శాస్త్రితన స్నేహితునకు ఈపని (దొంగతనము) అబ్బింది యని తెలుసుకొన్నాడు. చెయ్యవద్దని బుద్ధులు కరిపేను. అరునెలలు సావాసముచేస్తే వాడేవీడగునని సామెత ప్రకారం ఈశాస్త్రిగారికి కూడ అబ్బింది దొంగతనము. కొంచెమయిన ఎక్కువయిన అంతేలెండి గాడిదఉచ్చపోసి తలకొరిగేడంటే గిద్దెడా సోలెడాఅని అడగనక్కరలేదు. ఎంతయినా అంతే అట్లనే చివరకుpractic mafe a man perfect అనునట్లు శాస్త్రికికూడాఅబ్బింది అంతటి హాడల్లాయింతటి వాడయ్యేడు. ఇల్లాగే చాలామందికి అబ్బుతూ వ్యాపనఎక్కువగాయుంది. ఇప్పటి కిల్లాగుంది ఈయుగము ఇకముందు ఏలాగుంటుందో.

Good by.

## స్టూడెంటు గరల్.

చెలికాని వెంకటాప్రు.

ఆనాడు ఆదివారము అయ్యరుహొటలు లోని అరకప్పుటీ నీళ్ళతో ఆకలిచంపుకొని, జేబరుపెట్టిలో పెట్టుకొన్న చిల్లీమార్కుసిగరెట్టు ముట్టించిబయలు దేరినాం నేను మారంగడును, సినీమారోడ్డు వైపు షికారికే ఆరాత్రి సిండరిల్లా ఆటటికెట్ల కోసము ఉక్కిరిబిక్కిరి అయిపోతున్నారు జనముచింతపండు అట్టలాగున మనిషీ మనిషీ కలసిపోయి దొరలుదొరసానులు చాలామంది వస్తారు పోదామేమిటిరాఅన్నా మారంగడు నాజేబు కేసిచూస్తూ. కానీ కొంచముదూరములో తూరలపంట్లాముతో తుకు తుడిచివేస్తూ మునిసిపాలిటీ సేవచేస్తూపోతూయున్న ఒకహాట్టికాలేజీ స్టూడెంటుమీదనపడిందినాదృష్టి. రంగామంచిలవ్ సీనుచూపిస్తాను రారాఅంటూ ముందుకు తీసుకొనిపోయినాను. మావాణ్ణే.

“ఎవడురావాడు హాకీకర్ర ఆడించుకొంటూ మాగున్ముగా పోతున్నాడు” అన్నాడుమారంగడు.

„మననాయుడు రాకేశవ రావుగాడు వేటజేరము కలిగినట్టుంది. పోతున్నాడు” అన్నానునేను.

యింతలో రోడ్డు వదలి పాడుబంగాళా వైపు తీశాడు దారి. సగమువడిపోయిన బంగాళాగోడపక్కనుండీ ఒకతెల్ల జేబురుమాలు ఊపులకను చీకటిలో మాకంటకూడా పడింది. నాయుడు బెదరు చూపులతో ఒకసారినాలుగువైపులా చూచివ్రూనవేసినట్టు నడిచేడు. బంగాళాలోనికి మారంగనితో నేను చేరుకొన్నాను అపక్కకి. నాయుడుపంట్లాము జేబులోంచి బేటరీలైటు తీసిఫోకస్సు చేసాడు తనను ఆహ్వానించిన అమ్మాయిఉన్నతె వక్షమువైపు. లోలకులు చిందులు త్రొక్కేలాగున నవ్వుతూమొగము త్రిప్పుకొంది ఆకాలేజీగరల్ లిల్లీ. అది చూచి మారంగడుగాడు

520